ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



పూజలు చేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్, ఐజి కాలనీలో సోమవారం శివ లింగం, నంది విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు ముత్యాలు, స్థానిక నేతలు బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, గోపాల్ యాదవ్, నజీర్, నవనీత, సత్తెమ్మ, వెంకట్‌రెడ్డి, శ్యామ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలి



జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్పొరేటర్

రామంతాపూర్: రామంతాపూర్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా చిన్న చెరువు పూడిక తీసి ఫెన్సింగ్ చేసి సుందరీకరణ చేయాలని, పలు కాలనీలవాసులు సీసీ రోడ్డు పనులు, స్ట్రాం వాటర్ డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు వినతిపత్రం అందజేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరగా పూర్తి చేయిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బండారు వెంకట్‌రావు తదితరులు ఉన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలంటూ వినతి



వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బోడుప్పల్: 15వ డివిజన్ టెలిఫోన్ కాలనీలో ప్రారంభించి ఆగిపోయిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఆ కాలనీవాసులు సోమవారం మేయర్ సామల బుచ్చిరెడ్డి, కమిషనర్ రామలింగంకు వినతి పత్రం అందజేశారు. రోడ్డు ప్రారంభించి మధ్యలో ఆపేయడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం టెలిఫోన్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి రమేష్‌గౌడ్ కోశాధికారి నర్సింహ కలిసి చర్చించారు. కాంట్రాక్టర్లతో మాట్లాడి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని మేయర్, కమిషనర్ హామీ ఇచ్చారు.

సామూహిక ఉపనయనాలు



మల్కాజిగిరి: త్రిశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం కనకరాజు తోట(శంకర మఠం)లో సామూహిక ఉచిత ఉపనయన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని తెలియజేయడంతో పాటు సంప్రదాయాలను గౌరవిస్తూ సామూహిక కార్యక్రమం నిర్వహించడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లయ్య నగర్ నూతన కమిటీ ఎన్నిక



మల్లయ్యనగర్ నూతన కమిటీ

బోడుప్పల్: మల్లయ్యనగర్ ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాసారం చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్, కార్యదర్శిగా సంతోష్, కోశాధికారిగా అంజల్‌రెడ్డి, ఉపకార్యదర్శులుగా రామాంజనేయులు, చంద్రశేఖర్, పెండ్యాల రమణయ్య, కల్చరల్ కార్యదర్శులుగా అశోక్, రాంరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కాసారం చంద్రశేఖర్ మాట్లాడుతూ కాలనీ సభ్యుల సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు.

లైఫ్ ఆఫ్ హోప్ చిల్డ్రన్స్ హోమ్‌లో అన్నదానం



మల్లాపూర్: మల్లాపూర్‌లోని లైఫ్ ఆఫ్ హోప్ చిల్డ్రన్స్ హోమ్‌లో భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిబ్లికల్ లీడర్‌షిప్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం వితరణ చేపట్టారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిధి యశోద మాట్లాడారు. భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిబ్లికల్ లీడర్‌షిప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు అన్నదానం కార్యక్రమాలతో పాటు వారికి అవసరమైన వస్తువులను కూడా అందజేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బెన్హర్, షైనీ, స్మైలీ తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు

కుషాయిగూడ: తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్‌గా నియమితులైన కే.శ్రీనివాస్‌రెడ్డిని సోమవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు, ఐజెయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మోతే వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

చర్లపల్లి టెర్మినల్‌ను

మోడల్ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దాలి

- ప్రారంభోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- రైల్వే ఆర్ఓబీ, ఆర్‌యూబీలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు



చర్లపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

కుషాయిగూడ: చర్లపల్లి టెర్మినల్‌ను దేశంలో మోడల్ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 554 రైల్వేస్టేషన్ల పరిధిలో 1500 రైల్వే ఓవర్‌బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జిలను సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అందులో భాగంగా చర్లపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు, రైల్వే అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ చర్లపల్లి టెర్మినల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలు కల్పించాలన్నారు. టెర్మినల్ ప్రారంభమైతే రద్దీ పెరిగి ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, లింక్ రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా రైల్వే అధికారులు కార్యచరణ చేసుకోవాలన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ చర్లపల్లి టెర్మినల్ ప్రారంభంతో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయన్నారు. ఘట్‌కేసర్, మౌలాలి, రాంపల్లి పరిసర ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఎంఎంటీఎస్ నూతన లేన్ ఏర్పాటు వల్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభం కొంత ఆలస్యమైందన్నారు. త్వరలోనే యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ సేవలు కూడా అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో చర్లపల్లి రైల్వే టెర్మినల్ రూపురేఖలు కళ్లకు కట్టేలా విద్యార్థులు వేసిన డ్రాయింగ్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం డ్రాయింగ్ వేసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీతాప్రవీణ్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.



ప్రారంభమైన చర్లపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి

తుర్కపల్లి బొల్లారం ఆర్‌యూబీ పనులకు శంకుస్థాపన



తుర్కపల్లి బొల్లారం ఆర్‌యూబీ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తుర్కపల్లి బొల్లారం రైల్వే గేట్ ఎల్ సీ-249 వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్‌యూబీ) శంకుస్థాపన కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాశ్రేయస్సే తన ముఖ్య లక్ష్యమన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ట్రాఫిక్ కష్టాలను ఎదుర్కొంటున్న స్థానిక ప్రజలకు తాను ఇచ్చిన హామీలో భాగంగా తుర్కపల్లి బొల్లారం రైల్వే అండర్ బ్రిడ్జి కోసం రైల్వే, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు సమన్వయం చేస్తూ అందరిని ఏకతాటిపైకి తెచ్చి ప్రత్యేక చొరవతో మంజూరు చేయించి నేడు శంకుస్థాపన చేశామన్నారు. మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాఅనిల్‌కిషోర్‌గౌడ్, జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురామ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, హన్మంతరావు, రాముయాదవ్, అంజయ్య, కరమ్‌చంద్, పరమేష్, లక్ష్మణ్‌యాదవ్, నరేష్, చిన్నయాదవ్, నరేందర్‌రెడ్డి, శ్రీధర్, రైల్వే అధికారులు సాయినాథ్, రజనీ, తహేర్‌హుస్సేన్, రాజు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రంజని



పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న కొండ రంజని

మల్లాపూర్: నాచారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండ రంజని సోమవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. గతంలో కొండ రంజని కాంగ్రెస్ పార్టీలో 2001 నుంచి 2011 వరకు అధికార ప్రతినిధి, ప్రధాన కార్యదర్శిగా ఆమె పనిచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులు, పార్టీకి కోసం పనిచేసిన వారికి గుర్తింపు లేకుండా పోయిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావడం కోసం కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు.

విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తాం

బోడుప్పల్: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని 24వ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తున్నామని కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ అన్నారు. 24వ డివిజన్ పరిధిలో సోమవారం ఆమె పర్యటించి ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాలనీలకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, సింగిల్ ఫేస్ విద్యుత్ ఉన్న చోట త్రీఫేస్ విద్యుత్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ అధికారులు కూడా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



అక్రమ నిర్మాణాన్ని జేసీబీతో కూలుస్తున్న అధికారులు

బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రామలింగం అన్నారు. చెంగిచర్లలో ప్రభుత్వ స్థలంలో చేపట్టిన నిర్మాణాన్ని, అలాగే 7, 22, 23 డివిజన్లలో చేపట్టిన అక్రమ షెడ్లను సోమవారం అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రామలింగం మాట్లాడుతూ ఇక ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై మున్సిపల్ యాక్ట్ 2019 అనుసరించి ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేయడం జరుగుతుందన్నారు. క్రిమినల్ కేసులు కూడా పెడతామని వెల్లడించారు. టీఎస్ బీపాస్‌కు అనుగుణంగా ఇంటి అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టాలని, ఇట్టి విషయంలో ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పూజలు



ప్రసన్నాంజనేయ స్వామి పూజల్లో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

హబ్సిగూడ: హబ్సిగూడ ప్రధాన రహదారిలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా సోమవారం పలు పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. లేతాకుల రఘుపతిరెడ్డి, దేవాదాయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీవిద్యా హయగ్రీవ హోమం



బోడుప్పల్: పన్నాల రవీందర్‌రెడ్డి కాలనీలోని శ్రీకృష్ణ దేవాలయంలో సోమవారం నిర్వహించిన శ్రీవిద్యా హయగ్రీవ హోమానికి ఆలయ చైర్మన్ పన్నాల కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సప్తాహ్నిక పంచ కుండాత్మక పుష్కర బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 7గంటలకు సేవాకాలం, తీర్థగోష్టి, 9గంటలకు ద్వారతోరణ పూజ నిర్వహించినట్లు వెల్లడించారు. అగ్నిముఖం, నిత్యపూర్ణాహుతి, నిత్యబలి, నివేదన, సాయంత్రం 5.30గంటలకు శ్రీవిష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, ద్వారతోరణ పూజ నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం 7 గంటలకు ఎదుర్కోలు, ఏకాంత సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

కబ్జాలను ఆపాలని ప్రజావాణిలో వినతి



ప్రజావాణిలో వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: ఆర్కే హౌసింగ్ సొసైటీలో జరుగుతున్న కబ్జాలను ఆపాలని కోరుతూ కార్పొరేటర్ సునీతశేఖర్‌యాదవ్ కాలనీవాసులతో కలిసి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ఆండాళ్‌నగర్‌లో తవ్వి వదిలేసిన రోడ్డును, ఆర్టీసీ కాలనీ రోడ్డును ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

పీఎంసీ కమిషనర్‌కు శుభాకాంక్షలు



పీఎంసీ కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న క్రాంతి కాలనీ వాసులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ క్రాంతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీఎంసీ కమిషనర్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో క్రాంతికాలనీ అధ్యక్షుడు కత్తుల ముత్యాలు, ప్రధాన కార్యదర్శి సుధగాని సంతోష్‌గౌడ్, నాయకులు పాశం రాజు యాదవ్, ఉప్పరి ఉదయ్, పాకుర్తి శేషగిరి రావు, వెంకటరమణ, నర్సింహ, మనోజ్ కుమార్, శ్రీహరి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాలా ఆక్రమణలకు గురికాకుండా చూడాలి



నాలా వద్ద పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: వెంకటాపురం లక్ష్మీనారాయణ కాలనీ, భూదేవినగర్‌లో ఉన్న ఓపెన్ నాలాను పలువురు వ్యక్తులు పూడ్చివేసి ఆక్రమిస్తున్నారని కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి తెలిపారు. విషయం తెలుసుకున్న ఆయన కార్పొరేటర్ సబితాఅనిల్‌కిషోర్, అధికారులతో కలిసి ఓపెన్ నాలా వద్ద పరిశీలించారు. నాలా ఆక్రమణలకు గురికాకుండా చూడాలని, ఇందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈఈ కార్తీక్, ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, లక్ష్మీనారాయణ కాలనీ, సాయిదత్త కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ చైతన్యానికి అక్షరమే ఆయుధం



మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య

మల్కాజిగిరి: సమాజ చైతన్యానికి అక్షరం ఆయుధంలా పనిచేస్తుందని అచ్చంపేట ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూర కృష్ణయ్య అన్నారు. మల్కాజిగిరికి చెందిన అక్షర కౌముది సేవా సంస్థ నాల్గవ వార్షికోత్సవం ఆనంద్‌బాగ్ సమతా గోపాల్‌యాదవ్ కళా నిలయంలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ అక్షర కౌముది సంస్థ సాహిత్య, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో పనిచేయడం హర్షణీయం అన్నారు. అర్చక వృత్తిలో ఉన్న సంస్థ అధ్యక్షుడు ప్రవృత్తిగా ఈ రంగాన్ని ఎంచుకొని విద్యార్థులు మాతృభాషను మర్చిపోకుండా సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తూ పోటీలు నిర్వహించడం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రచయిత పోరెడ్డి రంగయ్య, రమాదేవి కులకర్ణి, గంటా మనోహర్‌రెడ్డి తదితరులను సన్మానించారు. వివిధ రంగాల్లో ఎంపిక చేసిన వారికి సేవా పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మూర్తి శ్రీదేవి, రాందాస్, వెంకటకృష్ణ, సంతోష్‌కుమార్ శర్మ, మాధవి, విజయలక్ష్మి, రామచంద్రుడు పాల్గొన్నారు.

ధరణి కాలనీ సమస్యలను పరిష్కరించాలని వినతి



కార్పొరేటర్ సుభాష్‌నాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ ధరణి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాశ్ ఆధ్వర్యంలో కాలనీలో నీరు, లో ఓల్టేజీ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ సుభాష్‌నాయక్‌కు వార్డు ఆఫీస్‌లో సోమవారం వారు వినతిపత్రం అందించారు. స్పందించిన కార్పొరేటర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ధరణికాలనీ అధ్యక్షుడు ప్రకాష్, జనరల్ సెక్రటరీ తండా శ్రీనివాస్, కాలనీవాసులు శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్, వేణు, శేఖర్, వార్డు ఆఫీసర్, వాటర్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయంలో దర్శనాలు బంద్



పూజల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత

ఉప్పల్: ఉప్పల్ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు స్వామి వారి దర్శనాలు ఉండవని ఈవో భాగ్యలక్ష్మీ తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ అభయాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం పునర్నిర్మాణంలో భాగంగా పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పూజల్లో పాల్గొన్నారు. గంధం నాగేశ్వర్‌రావు, బన్నాల ప్రవీణ్, నవీన్, ఆలయ కమిటీ చైర్మన్ కట్ట నాగయ్య, నాయబు వెంకటేశ్వర్లు, గరిక రాజేశ్వరి, ఆలయ ఇన్‌చార్జి పి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పదవి కోసం వినతి

మల్లాపూర్: కాప్రా సర్కిల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చౌదరిపల్లి పర్వతాలు సోమవారం గౌరై కార్పొరేషన్ చైర్మన్ పదవి కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డికి బయోడెటా అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో 1988 నుంచి వివిధ హోదాలో పార్టీకి కట్టుబడి ఉంటునన్నారు. గౌరిగే మల్లేశం కురమ, రెవు కృష్ణయ్య, గౌరిగే ఐలయ్య, జంగయ్య, జహీర్ తదితరులున్నారు.

ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు అందాయని ఉప కమిషనర్ జి.రాజు తెలిపారు. ఆస్తి పన్ను విభాగంలో రెండు, శానిటేషన్ విభాగంలో ఒకటి, ఇంజినీరింగ్ విభాగంలో రెండు ఫిర్యాదులు అందాయని వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారన్నారు. మౌలాలి డివిజన్ ఆర్‌కెహెచ్ కాలనీలోని పార్కులో అక్రమ కట్టడం నిర్మాణంపై స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీతాయాదవ్ కాలనీవాసులతో కలిసి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులపై ఫిర్యాదు చేశారు. అండాళ్‌నగర్, ఆర్టీసీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కార్పొరేటర్ కోరారు.

ఫిర్యాదులపై గోప్యత

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై మల్కాజిగిరి అధికారులు గోప్యత పాటిస్తున్నారు. వచ్చే ఫిర్యాదుల సంఖ్యను తక్కువ చూపిస్తూ వివరాలను తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ప్రజావాణి సమస్య పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటే ఇక్కడి అధికారులు మాత్రం వాటి పరిష్కారంలో చొరవ చూపడం లేదని, కార్యక్రమానికి కూడా అన్ని విభాగాల అధికారులు హాజరు కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కమాన్‌కు భూమిపూజ



మేడిపల్లి: పర్వతాపూర్ సత్యనారాయణపురం శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కమాన్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. సుమారు రూ.7.60 లక్షలతో నిర్మించనున్న ఈ కమాన్‌ను కాంగ్రెస్ నాయకుడు బొడిగె ఉదయ్‌గౌడ్ తన సొంత ఖర్చుతో నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, కాలనీవాసులతో కలిసి ఉదయ్ దంపతులు వేధపండితుల మంత్రోచ్ఛరణల మధ్య భూమిపూజ నిర్వహించారు. కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, కాలనీ అధ్యక్షుడు వెల్లంకి శశిధర్‌రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, జంగారెడ్డి తదితరులు పల్గొన్నారు.